జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ మంగళవారం 10 నవంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 244 పేజీలు : 8 వెల : 1/-

RNI No. TELTEL/2010/35558



శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఎల్‌నినో ముప్పు

రాబోయే కరువుకు ఇప్పటి నుంచే అప్రమత్తం!





ప్రజాజ్యోతి
ప్రతినిధి,ప్రత్యేక కథనం

వర్షాకాలం ముగిసి శీతాకాలం ప్రారంభమైంది. ప్రస్తుతం పొలాల్లో ఖరీఫ్ పంటల కోతలు కొనసాగుతుండగా, మరోవైపు రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయం, తాగునీటి వనరులు, భూగర్భ జలాలపై ఎలాంటి ప్రభావం చూపనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

తగ్గనున్న భూగర్భ జలాలు..

తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం!

ఇప్పటి నుంచే మేల్కొనకపోతే వేసవిలో తిప్పలు తప్పవా?

రైతన్నకు సాగునీటి కష్టాలు..

గ్రామీణ ప్రజలకు తాగునీటి తిప్పలు!

యాసంగి పంటల సాగులో ఆచితూచి అడుగేయాలి.. రైతులకు నిపుణుల సూచనలు

వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ.10 లక్షలు డిమాండ్

నలుగురు నిందితులను హస్తం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజా జ్యోతి)హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తామని నమ్మించి వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ.10 లక్షలు డిమాండ్ -- నలుగురు నిందితులను పట్టుకున్న దోమకొండ పోలీసులు. జైలులో పరిచయంతో నేరాలకు పథకం -- నెల రోజుల పాటు నకిలీ పేరుతో ఫోన్‌లో మాటలు -- బాధితుడిని నమ్మించి కారులో కిడ్నాప్ చేసి దాడి, దోపిడి.మద్యం సేవించి నిద్రలోకి జారుకొన్న నిందితులు,వారి చెర నుంచి తప్పించుకున్న బాధితుడు -- మరోసారి కిడ్నాప్‌కుప్రయత్నిస్తుండగా పోలీసుల పట్టివేత. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ కెమెరాల పరిశీలనతోనిం దితులను గుర్తించి పట్టుకున్న రెండు ప్రత్యేక పోలీసు బృందాలు.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సందడి.. లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకున్న పోచారం

ఇందిరమ్మ ఇళ్ల కుటుంబాలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ పండుగ శుభాకాంక్షలు..
ఆనందంలో భాగస్వామ్యం

బాన్సువాడ, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపుతూ, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి పండుగ సంబరాల్లో పాల్గొని,



విబిజి రామ్‌జి పథకం పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజా జ్యోతి) ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు పనులు కల్పించాలి నవంబర్ 10లోగా నిర్దేశిత పనుల అంచనాలు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పథకం అమలులో భాగంగా జిల్లాలో కూలీలకు పెద్దఎత్తున ఉపాధి పనులు కల్పించడంతో పాటు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాల రూపకల్పనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలను సమీకరించి ఉపాధి పనులు కల్పించేలా ఎంపీడీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు నిరంతరంగా పనులు అందుబాటులో ఉండేలా గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారుల ఎంపిక



గర్గుల్ జడ్పీహెచ్ఎస్‌లో అండర్-14 బాలబాలికల ఎంపిక పోటీలు.. 36 మందితో జిల్లా జట్లు సిద్ధం

కామారెడ్డి రూరల్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో సత్తా చాటేందుకు కామారెడ్డి--నిజామాబాద్ ఉమ్మడి జిల్లా క్రీడాకారులు సిద్ధమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో సోమవారం కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14 బాలబాలికల హాకీ ఎంపిక పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు.ఈ ఎంపిక పోటీల్లో ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆటలో ప్రతిభ, వేగం, సమన్వయం, జట్టు స్ఫూర్తిని పరిశీలించిన ఎంపిక కమిటీ రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసింది. బాలికల విభాగంలో 18 మంది, బాలుర విభాగంలో 18 మంది కలిపి మొత్తం 36 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు.బాలికల విభాగంలో ఎంపికైన వారు: శరణ్య, రిషిక, సోనాక్షి, సాక్షిత, ఈశ్వరి, లోహిత, హిమబిందు, మేఘన, వర్షిత, సంధ్య, జయశ్రీ, శ్రావణి, భావన, రక్షిత, కావ్య, గంగోత్రి, రూప, సంధ్య, నందిని, దీపిక, ప్రవస్తి, వాహిని.బాలుర విభాగంలో ఎంపికైన వారు: కృష్ణ, రోషన్ గౌడ్, రోహిత్, తేజ, వరుణ్, సందేశ్, హర్షవర్ధన్, మనోజ్, మహర్షి, రణధీర్, మారుతి, దివాకర్, చంద్రకిరణ్, రిత్విక్, ఈశ్వర్, మౌనిష్, విజయ్, నేశ్వంత్, సుశాంత్, రామ్ చరణ్, విజయ్.ఈ ఎంపిక పోటీల్లో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీధర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ స్వామి, నగేశ్, రాజు, కామారెడ్డి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, స్రవంతి, మానస తదితరులు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు.

ఈనెల 13 నుంచి 15 వరకు రాష్ట్రస్థాయి పోటీలు

ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు కామారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించడంతో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ఇలాంటి ఎంపిక పోటీలు ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

లబ్ధిదారుల నూతన గృహాల్లో కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకున్న షబ్బీర్ అలీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) సంవత్సరాలుగా సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎదురుచూస్తున్న పేద కుటుంబాల జీవితాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కొత్త వెలుగులు నింపిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి మండలం తిమ్మాకపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన మొగిలి పద్మ, మొగిలి శ్యామల, మంగలి రాజవ్వ, మంగలి లక్ష్మి, పంగ వనిత నూతన గృహాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో ఆయా కుటుంబాల సొంతింటి కల నెరవేరిందని, వారి ఆనందంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలకు స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నూతన గృహాల వద్ద టపాసులు కాల్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సొంత గూడు లభించడం వారి జీవితాల్లో మరచిపోలేని ఆనందాన్ని నింపిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పండుగ రోజున ప్రభుత్వ ప్రతినిధులు తమ ఇళ్లకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాకపల్లి సర్పంచ్ మోతె యాదగిరి గౌడ్, గర్గుల్ సర్పంచ్ చింతల దివ్య, కామారెడ్డి తహసీల్దార్ హేమ బిందు, ఎంపీడీవో హెప్సీబా రాణి, హౌసింగ్ ఏఈ రాము, డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్, గూడెం గ్రామ కార్యదర్శి సంగీత, ఏఎంసీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు కనకంటి చిన్న సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దుబ్బాక స్వామి, అశోక్, దుబ్బాక సంతోష్, కుమార్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా సంఘం సభ్యులు ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ మండలంలో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 9 లింగంపేట్ మండలంలోని పలు గ్రామాల్లో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలోని ఎల్లారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాల్లో వేడుకలు నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, గ్రామ సర్పంచ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నిండాయని నాయకులు పేర్కొన్నారు.

దీపావళి వేళ పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు!

72 మంది పట్టివేత.. రూ.4.93 లక్షల నగదు, 46 సెల్‌ఫోన్లు, 23 బైక్‌లు స్వాధీనం

బాన్సువాడ, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా బాన్సువాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న మొత్తం 72 మందిని పోలీసులు పట్టుకున్నారు.వారి వద్ద నుంచి రూ.4,93,980 నగదు, 46 సెల్‌ఫోన్లు, 23 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరాలపై నిర్వహించిన ఈ దాడులకు సంబంధించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరొకరికి గాయాలు!

సోమేశ్వర్ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. చికిత్స పొందుతూ యువకుడు మృతి

బాన్సువాడ, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): బాన్సువాడ సమీపంలోని సోమేశ్వర్ శివారులో జాతీయ రహదారి 765డి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన నవంబర్ 8న సాయంత్రం సుమారు 6:15 గంటల సమయంలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వాడి సాలేరు గ్రామానికి చెందిన చల్లా డేవిడ్ రాజు (26), తన బంధువు మూర్తిరామ్‌తో కలిసి ఏపీ 37 సీడీ 3845 నంబరు గల ద్విచక్ర వాహనంపై మహమ్మద్ నగర్ నుంచి బోధన్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో సోమేశ్వర్ గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి టీజీ 17 4588 నంబరు గల మరో ద్విచక్ర వాహనంపై వేగంగా, అజాగ్రత్తగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో డేవిడ్ రాజుకు తలకు తీవ్ర గాయాలు కాగా, మూర్తిరామ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 9:30 గంటల ప్రాంతంలో డేవిడ్ రాజు మృతి చెందాడు. మృతుడి మేనమామ పాఠం శెట్టి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లింగంపేట గురుకుల పాఠశాలలో ఘనంగా ఉర్దూ భాషా దినోత్సవం



లింగంపేట: మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రముఖ కవి, తత్వవేత్త సర్ మహమ్మద్ ఇక్బాల్ జయంతిని పురస్కరించుకుని ఉర్దూ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాములు ఇక్బాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ మహమ్మద్ ఇక్బాల్ సాహిత్య రంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఇక్బాల్‌ను 'అల్లామా' అనే బిరుదుతో పిలుస్తారని, దానికి గొప్ప పండితుడు అనే అర్థం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.: రైతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

కామారెడ్డి రూరల్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో నిర్వహించిన సమావేశాన్ని రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. హకీంపేట్, కొడంగల్‌లో మధ్యాహ్నం 3:30 గంటలకు ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమావేశాన్ని రైతు వేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు వీక్షించారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని రైతులు ఆసక్తిగా విన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి వివరించిన సూచనలను తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గిరి, గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మి రాజు, చిన్న మల్లారెడ్డి ఏ ఈ ఓ శ్రీనివాస్ గ్రామ రైతులు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -- రైతు అభివృద్ధే దేశాభివృద్ధి.

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు.. 15 మంది పట్టివేత!

రూ.19,310 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం.. కేసులు నమోదు

బీర్కూర్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):దీపావళి వేళ పేకాటపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. బీర్కూర్ మండలంలోని రైతునగర్, బీర్కూర్ గ్రామాల్లో పలు చోట్ల పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు బీర్కూర్ ఎస్ఐ రాములు తన సిబ్బందితో కలిసి ఆదివారం అర్ధరాత్రి సమయంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రైతునగర్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని రూ.3,160 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీర్కూర్ గ్రామంలోని వివిధ పేకాట స్థావరాలపై దాడులు చేసి మరో 10 మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రూ.16,150 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రెండు ప్రాంతాల్లో 15 మంది పేకాటరాయుళ్లను పట్టుకొని రూ.19,310 నగదు, నాలుగు సెల్‌ఫోన్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా బీర్కూర్ ఎస్ఐ రాములు మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట ఆడినా, ఆడించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి 45 ఫిర్యాదులు



స్వీకరించిన అదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజా జ్యోతి) ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ ప్రజల నుంచి 45 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, అధికారులు వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొత్త చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజా జ్యోతి)పెండింగ్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి ఎంపీడీఓలకు అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు కొత్త చేయూత పింఛన్ల మంజూరుకు సంబంధించి వివిధ అధికారుల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా కొత్త చేయూత పింఛన్లకు సంబంధించి డీవీఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 9వ తేదీనే తప్పనిసరిగా పరిష్కరించాలని, ఎంపీడీఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నవంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనర్హులైన ఒక్కరికి కూడా పింఛను మంజూరు చేయరాదని, అదే సమయంలో అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు కూడా పింఛను పొందే అవకాశాన్ని కోల్పోకూడదని తెలిపారు. ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాలు, అర్హత నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. నిజంగా అర్హత కలిగి ఉండి, సదరం ధ్రువీకరణ పత్రం వంటి తప్పనిసరి పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో మాత్రమే సంబంధిత దరఖాస్తులను ఎంపీడీఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉంచాలని సూచించారు. మిగిలిన అన్ని దరఖాస్తులను అర్హత, అనర్హత ఆధారంగా వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్దేశించిన గడువులోగా పెండింగ్ దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేసే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీఓలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయంలో వైభవంగా దీపావళి సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రజా జ్యోతి లింగంపేట్ నవంబర్ 9 లింగంపేట్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో దీపావళి, అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించారు.ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర నారాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రధాన అర్చకుడు నటరాజ్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, నైవేద్య సమర్పణ, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.అమావాస్య పర్వదినం కావడంతో లింగంపేట్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సందడి.. లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకున్న పోచారం

ఇందిరమ్మ ఇళ్ల కుటుంబాలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ పండుగ శుభాకాంక్షలు.. ఆనందంలో భాగస్వామ్యం





బాన్సువాడ, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపుతూ, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి పండుగ సంబరాల్లో పాల్గొని, వారితో ఆత్మీయంగా ముచ్చటిస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు. బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు బీడీ వర్కర్స్ కాలనీలో జట్ల జ్యోతి--రాజు, చిలివేరి స్వప్న--ప్రవీణ్, కోటగల్లి సంగీత--రవికుమార్ కుటుంబాల ఇళ్లకు వెళ్లి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.అలాగే బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామంలో పెంట లలిత--సుదర్శన్, జంగిలి పార్వతి--మోగులయ్య కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకున్నారు. నస్రుల్లాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో పురం అమృత--శ్రీనివాస్, పురం సవిత--రమేష్ కుటుంబాల ఇళ్లకు వెళ్లి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొంటూ వారి సంతోషాన్ని పంచుకున్నారు.

ప్రతి కుటుంబానికి ఇల్లు ఒక కల

ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఒక కల అని, ఆ కలను నిజం చేసిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు నింపుతూ ప్రజలతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో ఆత్మీయంగా పండుగ జరుపుకోవడం, వారి సంతోషాల్లో భాగస్వాములవడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ దీపావళి వేడుకల్లో బాన్సువాడ పట్టణం, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి) ప్రజా సంక్షేమమే ఊపిరిగా, ప్రజాపాలనే ధ్యేయంగా తెలంగాణను ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రామారెడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, రేవంత్ రెడ్డి అభిమానులు ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ హన్మయ్యోల్ల నవీన్,డిసిసి కార్యదర్శి అమ్ముల పశుపతి, ఏఎంసి డైరెక్టర్ రావుఫ్, సొసైటీ డైరెక్టర్ రవి గౌడ్, నర్సింలు, ఏనగుర్తి రాజనర్సు, బండి బుచ్చయ్య, వార్డు సభ్యులు పిప్పరి లింబాద్రి , జెసిబి శేఖర్ , ఇసాయిపేట్ హరీష్ బిట్ల రవి, చింతకుంట భాస్కర్, మండల ఉపాధ్యక్షులు ల్యాగల ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు గాండ్ల రంజిత్, మహిళా విభాగం అధ్యక్షులు దండబోయిన అంజవ్వ , ఉపాధ్యక్షురాలు పూసల స్వరూప , మైనార్టీ సెల్ అధ్యక్షులు అద్నాన్, హోలీ, పిప్పరి గణేష్, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


దివ్యాంగులుకు సాధికారత రాష్ట్ర స్థాయి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి) మహిళలు,పిల్లలు,వికలాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖా కామారెడ్డి దివ్యాంగులుకు సాధికారత రాష్ట్ర స్థాయి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం రాష్ట్ర ప్రభుత్వం మహిలలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్దుల శాఖ ఆధ్వర్యంలో 03.12.2026న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరము హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల సందర్భంగా దివ్యాంగుల (వికలాంగుల) అభ్యున్నతికి మరియు సాధికారతకు విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు (ఇండివిడ్యువల్స్) మరియు సంస్థలకు రాష్ట్ర స్థాయి అవార్డులను ప్రదానం చేసిసత్కరించనున్నారు. కామారెడ్డి జిల్లాలోని అర్హులైన వికలాంగులు, సేవకులు మరియు స్వచ్ఛంద సంస్థల నుండి ఈ రాష్ట్ర స్థాయి పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. దరఖాస్తు విధానం మరియు ఈ అవార్డులకు సంబంధించిన దరఖాస్తు నమూనా మరియు పూర్తి మార్గదర్శకాలను అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp. telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కావున, కామారెడ్డి జిల్లాలోని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్దేశిత గడువులోగా 16-11-2026 లోపు తమ దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి రూమ్ నెంబర్ 31 నందు అందజేయాలని కోరడమైనది. జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్దుల శాఖ



గడ్కోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిలో ఘనంగా దీపావళి సంబరాలు

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఈరోజు మా ఇందిరమ్మఇంటిలో దీపావళి కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ ఆమ్దాన్ గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లత శంకర్ మరియు గ్రామ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, వార్డు గంభీరావుపేట అఖిల్, తలారి హేమంత్, అరిగెల సావిత్రి సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాకరం రవి పెద్దవల్గాట్ నర్సింగ్ మరియు రామడుగు సంతోష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జనకంపేట భాస్కర్ రెడ్డి, చిన్నకొండయ్య, గొల్ల లింబన్న కలిగొట నర్సారెడ్డి,, జెసి బాలయ్య, బాణావత్ మోహన్, నిమ్మల నీరజ్ రెడ్డి, పార్వతి రవి గౌడ్, నిమ్మల కపిల్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, జాస్కంపేట్ బసంత్ రెడ్డి, మల్కి సంజీవ్, గొల్ల రవి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వెల్మ రాజేందర్ రెడ్డి, కట్టగవస్కర్, తలారి విజయ్, లింగంపల్లి స్వామి, మేకల సుమన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



ప్రజావాణిలో అందని ఫిర్యాదులు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 9 లింగంపేట: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అధికారులు సమయపాలన పాటిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించి మండలాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సురేష్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో తగ్గుతున్న చెరువు నీటిమట్టం.. ఆందోళనలో రైతులు



ప్రజా జ్యోతి,లింగంపేట నవంబర్ 9 లింగంపేట్: ఐలాపూర్--లింగంపేట్ గ్రామాల మధ్య ఉన్న చెరువులో నీటిమట్టం రోజురోజుకూ తగ్గుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ చెరువు నీటిపై ఆధారపడి దిగువ ప్రాంతంలోని సుమారు 100 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. వేసవిలో సైతం దాదాపు 50 ఎకరాలకు సాగునీరు అందించే ఈ చెరువులో సాధారణంగా వేసవి కాలంలో నీటిమట్టం తగ్గుతుంది.అయితే ఈ ఏడాది వేసవి ప్రారంభం కాకముందే చెరువులో నీరు తగ్గుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న వేసవిలో పంటల సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. చెరువులో నీటిమట్టం తగ్గకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ

లబ్ధిదారులతో ప్రజాప్రతినిధులు అధికారులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (ప్రజాజ్యోతి) దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల ఇంటి ముందు ప్రభుత్వ ఆదేశాల మేరకు వారి ఇంటి ముందర గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా లబ్ధిదారులకు స్వీటు టపాసులు అందించడం జరిగింది.ఇంటి ముందు టపాసులు పేల్చడం తో పాటు లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ హన్మయ్యోల్ల నవీన్ , వార్డు సభ్యులు పిప్పరి లింబాద్రి, శేఖర్, బిట్ల రవి,చింతకుంట భాస్కర్, ఈసాయిపేట్ హరీష్,పంచాయతీ కార్యదర్శి రాజు , నామాల రవి,అమ్ముల పశుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎనగుర్తి రాజనర్సు, బండి బుచ్చయ్యా , ఏఎంసి డైరెక్టర్ రావుఫ్, సొసైటీ డైరెక్టర్స్ రవి గౌడ్,నర్సింలు,మండల యూత్ అధ్యక్షులు గాండ్ల రంజిత్ , మండల ఉపాధ్యక్షులు ల్యాగల ప్రసాద్, మహిళ విభాగం అధ్యక్షులు దండబోయిన అంజవ్వ, ఉపాధ్యక్షులు పూసల స్వరూప, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అద్నాన్, హోలీ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహాల లబ్ధిదారులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు





లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకలు

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

కామారెడ్డి రూరల్, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేసుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ మరింత ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లను ప్రజాప్రతినిధులు సందర్శించి, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను వివరించారు. కొత్త ఇంటిలో తొలి పండుగను జరుపుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ సందడి నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను ప్రభుత్వం సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు నూతన గృహంలో సంతోషంగా దీపావళి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవం, భద్రతకు ఇందిరమ్మ ఇళ్లు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, పాలకవర్గ సభ్యులు షేక్ అజీజ్, మల్కీ మనవ్వ, లోకోటి మోహన్ రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బలమని, కొప్పుల సావిత్రి, మదనీ నవీన్, చెట్కూరి ప్రణీత్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ కనకంటి చిన్న సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెట్కూరి అశోక్, డీకే స్వామి, కరోబార్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కేవలం నాలుగు గోడల నిర్మాణం కాదు.ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసాను అందించే సొంతింటి చిరునామా.

ఎల్లారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన శెట్పల్లి సంగారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 9 పీఏసీఎస్ నూతన భవనం, క్లస్టర్ గోదాములు, చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అభివృద్ధికి సహకరించాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు, పాలకవర్గ సభ్యులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శెట్పల్లి సంగారెడ్డి పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, సజ్జనపల్లి, పోల్కంపేట్ రూట్లలో క్లస్టర్ గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే పోల్కంపేట్ చౌదరి చెరువు, బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.వారి వినతిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించి త్వరలోనే మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మసుల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో పశు వైద్యశాలలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 9 లింగంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలను సోమవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం పశువైద్యశాలలో రైతులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పశువులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో ఆదేశించారు.



చంద్రయాన్‌పల్లిలో సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన సదస్సు: ఎస్సై సుమలత

గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనతో మోసాలను, ప్రమాదాలను నివారించవచ్చు

ఇందల్వాయి, నవంబర్ 09,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చంద్రయాన్‌పల్లి గ్రామంలో సైబర్ నేరాలు, రహదారి భద్రత మరియు అత్యవసర సేవలపై గ్రామస్థులకు సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై సుమలత మాట్లాడుతూ, వర్తమాన సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రకరకాల మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని ఎస్సై వివరించారు.ఓటీపీలు, పిన్ నంబర్లు: ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం పిన్, లేదా సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ లను అపరిచితులకు పంచుకోవద్దు. ఫోన్లకు వచ్చే లక్కీ డ్రాలు, లాటరీలు లేదా ఉద్యోగాల పేరుతో వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.

ఫిర్యాదు మార్గం: ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 ఉచిత నంబర్‌కు కాల్ చేయడంగానీ, జాతీయ సైబర్ నేరాల పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంగానీ చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే 112 కి కాల్ చేయండిరహదారి భద్రత మరియు అత్యవసర స్పందన వ్యవస్థ గురించి తెలియజేస్తూ, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు వేగంగా వైద్యం మరియు పోలీసు సహాయం అందడం అత్యంత కీలకమని ఎస్సై సుమలత తెలిపారు.

?గతంలో ఉన్న 100 నంబర్‌కు బదులుగా ప్రస్తుతం అమల్లోకి వచ్చిన 112 ఏకీకృత అత్యవసర నంబర్‌కు కాల్ చేయాలని



కోరారు.ప్రమాదం జరిగిన వెంటనే 112 కి సమాచారం అందిస్తే, సమీపంలో అందుబాటులో ఉన్న పోలీసు సిబ్బంది మరియు అత్యవసర రెస్పాన్స్ టీమ్‌లు నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను కాపాడతారని హామీ ఇచ్చారు.

ఎల్‌నినో ముప్పు...రాబోయే కరువుకు ఇప్పటి నుంచే అప్రమత్తం!

తగ్గనున్న భూగర్భ జలాలు..
తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం!
ఇప్పటి నుంచే మేల్కొనకపోతే వేసవిలో తిప్పలు తప్పవా?
రైతన్నకు సాగునీటి కష్టాలు..
గ్రామీణ ప్రజలకు తాగునీటి తిప్పలు!
యాసంగి పంటల సాగులో ఆచితూచి
అడుగేయాలి.. రైతులకు నిపుణుల సూచనలు



ప్రజాజ్యోతి ప్రతినిధి,ప్రత్యేక కథనం వర్షాకాలం ముగిసి శీతాకాలం ప్రారంభమైంది. ప్రస్తుతం పొలాల్లో ఖరీఫ్ పంటల కోతలు కొనసాగుతుండగా, మరోవైపు రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయం, తాగునీటి వనరులు, భూగర్భ జలాలపై ఎలాంటి ప్రభావం చూపనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ఎల్‌నినో అంటే ఏమిటి?

ప్రశాంత మహాసముద్రంలోని భూమధ్యరేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా పెరగడాన్ని ఎల్‌నినో అంటారు. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. భారతదేశంలో ముఖ్యంగా రుతుపవనాల వర్షపాతంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.

తెలంగాణపై ఎలాంటి ప్రభావం?

తెలంగాణలో వర్షాకాలం ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి, వచ్చే నైరుతి రుతుపవనాల వర్షపాతంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

దీంతో చెరువులు, కుంటలు, వాగులు, వంకల్లో నీటి నిల్వలు తగ్గడం, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు.

తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం

శీతాకాలం అనంతరం వేసవి కాలం ప్రారంభమయ్యే నాటికి నీటి వినియోగం మరింత పెరుగుతుంది. ఎండల తీవ్రత పెరిగితే భూగర్భ జలాలు వేగంగా తగ్గే అవకాశం ఉంటుంది. ఫలితంగా గ్రామాల్లోని బోరుబావులు, చేతిపంపుల్లో నీటి మట్టాలు పడిపోవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడకుండా గ్రామ పంచాయతీలు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలి. గ్రామాల్లోని నీటి వనరులను ఇప్పటి నుంచే గుర్తించి సంరక్షించుకోవాలి.

యాసంగి పంటలపై ప్రభావం

ప్రస్తుతం రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్న తరుణంలో నీటి లభ్యత ప్రధాన అంశంగా మారింది. భూగర్భ జలాలు తగ్గడం, చెరువుల్లో నీటి నిల్వలు పరిమితంగా ఉండటం, ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సాగునీటి అవసరం పెరిగే అవకాశం ఉంది.ముఖ్యంగా వరి సాగు చేసే రైతులు నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకోవాలి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటల సాగు ఆర్థికంగా నష్టాలను కలిగించవచ్చు.

రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు

నీటి లభ్యతను అంచనా వేసిన తర్వాతే యాసంగి పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలి.

నీరు అధికంగా అవసరమయ్యే వరి సాగును సాధ్యమైనంత వరకు తగ్గించాలి.శనగ, పెసర, మినుము, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించాలి. తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటల వంగడాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలి. పంటలలో అవసరానికి మించి నీటిని వినియోగించకూడదు.

నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్ విధానాన్ని అనుసరించాలి.వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు విత్తనాలు ఎంపిక చేసుకోవాలి.అందుబాటులో ఉన్న నీటిని పంటల కీలక దశల్లో పొదుపుగా వినియోగించాలి.

పంటల బీమా చేయించుకోవాలి.

పశువుల సంరక్షణ కూడా ముఖ్యం

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు పశుపోషణ కూడా రైతులకు ప్రధాన ఆదాయ వనరు. ఎండలు పెరిగి నీటి కొరత ఏర్పడితే పశువులకు తాగునీరు, పచ్చిమేత అందించడం కష్టమవుతుంది. కాబట్టి రైతులు ముందుగానే పశువులకు అవసరమైన నీరు, పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచుకోవాలి. వేసవి ఎండల నుంచి పశువులను రక్షించేందుకు నీడ, తగిన వసతులు కల్పించాలి.

ప్రజలు పాటించాల్సిన నీటి పొదుపు చర్యలు

ఇంట్లో నీటిని వృథా చేయకుండా అవసరమైనంత మాత్రమే వినియోగించాలి.ఇళ్లపై పడే వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించాలి.గ్రామాల్లోని చెరువులు, కుంటలు, బావులను సంరక్షించుకోవాలి. బోరుబావుల నుంచి అవసరానికి మించి నీటిని తోడకూడదు.

నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి.

గ్రామస్థాయిలో నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలి.

ప్రభుత్వ శాఖలు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీలు, వ్యవసాయ, భూగర్భ జలాలు, నీటిపారుదల, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో తాగునీటి వనరుల పరిస్థితిని సమీక్షించి, వేసవిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించాలి.

చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతల నిర్మాణం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన పనులు చేపట్టాలి. రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలి.

ప్రభుత్వ నిర్లక్ష్యం.. వేసవిలో ప్రజలకు నీటి కష్టాలు తప్పవా?

ముందస్తు చర్యలు ఎక్కడ? ప్రకటనలు కాకుండా క్షేత్రస్థాయిలో కార్యాచరణ ఏదీ?

ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు వాతావరణ మార్పుల నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రభుత్వ శాఖలు ఇప్పటి నుంచే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ వంటి అంశాలపై మరింత చురుగ్గా చర్యలు చేపట్టాల్సి ఉంది.

ప్రతి సంవత్సరం వేసవి వచ్చిందంటే గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తడం, బోర్లు ఎండిపోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడటం కనిపిస్తోంది. అయినప్పటికీ సమస్యలు తలెత్తకముందే శాశ్వత పరిష్కారాలు చూపడంపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టడం, కాలువలకు మరమ్మతులు చేయడం, ఇంకుడు గుంతలు నిర్మించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టడం వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఉపాధి హామీ పథకం ద్వారా నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా అమలు చేయాలి.

రైతులను ఆదుకోవడంలో ముందస్తు ప్రణాళిక ఏది?

యాసంగి సాగుకు సిద్ధమవుతున్న రైతులకు నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు చేసే విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలి. అవసరమైన విత్తనాలు, వ్యవసాయ సాంకేతికత, పంటల బీమాపై రైతులకు సమాచారం అందించాలి. రైతులు సాగు ప్రారంభించిన తర్వాత నీటి కొరత ఏర్పడి అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ముందుగానే వ్యవసాయ శాఖ కార్యాచరణ రూపొందించాలి.

ప్రజలకు తాగునీటి భరోసా కల్పించాలి

గ్రామాల్లో ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి? ఎన్ని బోర్లు నీటిని అందించే పరిస్థితిలో ఉన్నాయి? ఏ గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది? అనే అంశాలపై అధికారులు ఇప్పటి నుంచే సమగ్ర సర్వే నిర్వహించాలి. అవసరమైన చోట నీటి ట్యాంకులు, పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలి. తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి.

ప్రకటనలు కాదు.. క్షేత్రస్థాయిలో చర్యలు కావాలి

ప్రకృతి పరిస్థితులను ప్రభుత్వాలు నియంత్రించలేకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవచ్చు. ఎల్‌నినో ప్రభావం పేరుతో ప్రజలను భయాందోళనలకు గురిచేయడం కంటే వాస్తవ పరిస్థితులను అంచనా వేసి గ్రామస్థాయిలో కార్యాచరణ అమలు చేయడం ముఖ్యం. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలను సందర్శించి నీటి వనరుల పరిస్థితిని సమీక్షించాలి. రాబోయే వేసవిలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడిన తర్వాత ట్యాంకర్లతో తాత్కాలిక ఉపశమనం కల్పించడం కంటే ఇప్పటి నుంచే శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలి.

లేదంటే ప్రభుత్వాల ముందస్తు ప్రణాళిక లోపాలకు సామాన్య ప్రజలు, రైతులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

ముందస్తు జాగ్రత్తలే భవిష్యత్తుకు భరోసా

ఎల్‌నినో ప్రభావం అనేది కేవలం వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, తాగునీటి సరఫరా, పశుసంపద, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపే అవకాశం ఉన్న అంశం. అయితే ఎల్‌నినో ఏర్పడిన ప్రతిసారీ కరువు తప్పనిసరిగా వస్తుందని భావించకూడదు. వాతావరణ శాఖ తాజా అంచనాలను అనుసరించి ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం ముఖ్యం. వర్షాకాలం ముగిసిన తర్వాత నీటిని నిర్లక్ష్యం చేస్తే వేసవిలో ఇబ్బందులు తప్పవు. అందుకే ఇప్పటి నుంచే ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలి. రైతులు సాగులో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి.

ప్రభుత్వ శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన తర్వాత స్పందించడం కాదు.. అవి రాకముందే అప్రమత్తమై ప్రజలకు భరోసా కల్పించడమే ప్రభుత్వాల అసలైన బాధ్యత! నీటిని కాపాడుకుందాం.. పంటలను రక్షించుకుందాం.. రాబోయే వేసవిని ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సిద్ధమవుదాం!



దీపావళి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : దీపావళి నగర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుడిని కోరుకున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని నగరంలోని కిసాన్ ఫ్యాషన్ మాల్ లో ఎమ్మెల్యే ధన్ పాల్ ఘనంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరకాసురుడిని వధించి విజయం సాధించిన రోజుగా దీపావళి పండగను నిర్వహిస్తామన్నారు. హిందూ సంప్రదాయంలో దీపావళికి ప్రత్యేక స్థానం ఉందని,భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక పరమార్థం, ఒక సందేశం ఉంటుందన్నారు. అలాంటి గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక పండుగ దీపావళి అని చెప్పారు. దీపావళి మనకు నేర్పేది ఒక్కటేనని.. ఎన్ని చీకట్లు ఎదురైనా ఒక చిన్న దీపం వెలుగును పంచగలదన్నారు. అదేవిధంగా సమాజంలో ఎన్ని సమస్యలు ఉన్నా ఒక మంచి ఆలోచన, ఒక మంచి వ్యక్తి సమాజంలో మార్పు తీసుకురాగలరన్నారు. శ్రీరాముడి ఆదర్శ పాలన, శ్రీకృష్ణుడి ధర్మరక్షణ, లక్ష్మీదేవి అనుగ్రహం అందరికీ స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రతి ఇంట్లో ఆనందం, ప్రతి కుటుంబంలో ఐశ్వర్యం, ప్రతి మనసులో సంతోషం వెల్లివిరియాలన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.


గోదావరి జలాలతో ఏర్గట్ల మండలానికి సాగునీరు అందించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మూడ్ దయానంద్

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, నవంబర్ 09: గోదావరి నది నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి ఏర్గట్ల మండలంలోని గ్రామాలకు సాగునీరు అందించాలని జిల్లా ఉపసర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్ కోరారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. గోదావరి పరివాహక ప్రాంతాలైన తాడ్ పాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ శివారులో ఏదో ఒకచోట గోదావరిపై చెక్‌డ్యామ్ నిర్మించి ఏర్గట్లతో పాటు మండలంలోని గ్రామాలకు నీరందించాలని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.అలాగే బట్టాపూర్‌లో 40 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు మల్లన్న స్వామి ఆలయం నుంచి శుక్రవార దేవి ఆలయం వరకు విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. రెండు నెలల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లు ఏర్పాటు చేస్తామని డీఈ టెక్నికల్ వెంకటరమణ హామీ ఇచ్చినట్లు దయానంద్ తెలిపారు.



ముప్కాల్ మండలంలో ప్రజావాణికి 2 దరఖాస్తులు



ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 9 ముప్కాల్ మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 2 దరఖాస్తులు నమోదైనట్లు నోడల్ అధికారి, ఎంపీడీవో రమేష్ తెలిపారు. వాటిలో విద్యుత్ శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు, ఉపాధి హామీ పథకానికి సంబంధించి మరో దరఖాస్తు నమోదైనట్లు వెల్లడించారు.

అంబరాన్నంటిన సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

రెంజల్,నవంబర్09(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నీలా సొసైటీ చైర్మన్జావిద్దీన్, రెంజల్ సొసైటీ చైర్మన్ సాయిరెడ్డి, దూపల్లి సొసైటీ చైర్మన్ రాములు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు లచ్చావార్ నితిన్,ఆయా గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్ జన్మదిన వేడుకలు



నిజామాబాదు రూరల్ ప్రజా జ్యోతి నిజామాబాదురూరల్ యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న రాజన్న, సంతోష్ నాయక్,., కిషోర్ గౌడ్, అనిల్,ఆకాష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతే నవీన్ రెడ్డి, డిచ్పల్లి మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్, తూంపల్లి ఉప సర్పంచ్ అయినాల శ్రీకాంత్, గురజాల హరీష్, కొండాపూర్ మహేందర్, నరేష్, సన్నీ, శ్రీరామ్, సాగర్ రెడ్డి, వినోద్,రాజేష్, భాస్కర్, హరీష్, రాజు,నారాయణ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకరు స్పాట్‌లో మృతి

రెండు బైకులు ఎదురెదురుగా ఢీ..

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మృతుడు కడప జిల్లా బి.కోడూరు మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

167బీ జాతీయ రహదారిపై ఉప్పలపాడు స్టేజి వద్ద ప్రమాదం

సీఎస్‌పురం : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీఎస్‌పురం మండలం ఉప్పలపాడు స్టేజి సమీపంలోని మైదుకూరు?సింగరాయకొండ 167బీ జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.కడప జిల్లా బి.కోడూరు మండలం హైత్రంపేటకు చెందిన 23 ఏళ్ల కొండా వెంకటసుబ్బారెడ్డి ఈ ప్రమాదంలో స్పాట్‌లోనే మృతిచెందారు. ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిన వెంకటసుబ్బారెడ్డి వివాహితుడు కావడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.అతనితో ఉన్న మామ సిద్ధారెడ్డికి కాలు విరగగా.. సీఎస్‌పురానికి చెందిన డ్రైవర్ పాశం వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి. వెంకటేశ్వరరెడ్డి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రులకు తరలించారు. పాశం వెంకటేశ్వర్లును ఒంగోలు తరలించగా.. సిద్ధారెడ్డిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

అత్యంత అసంభవం:

ట్రంప్ : ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో మరోసారి యుద్ధం చేయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశాలు అత్యంత తక్కువ అని అన్నారు. అయితే.. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు, హోర్ముజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశాలపై గట్టి ఒప్పందం కుదరాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ డీల్‌కు ఇరాన్ అంగీకరించకపోతే తాము మరోసారి సైనిక దాడులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.పశ్చిమాసియాలో అమెరికా 3 విమాన వాహక యుద్ధనౌకలను మోహరించిందని, అవి పూర్తిస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలు సహా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా గుర్తించినట్లు వెల్లడించారు. అయితే.. వాటిని ధ్వంసం చేస్తే పునర్నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టొచ్చని, అందుకే అలాంటి చర్యలు తీసుకోవడం తనకిష్టం లేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇరాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పశ్చిమాసియా దేశాలు దౌత్య ప్రయత్నాలను వేగవంతం చేశాయి. ఖతార్ రాజుతో ట్రంప్ చర్చలు జరిపారు. మరోవైపు.. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ.. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, పాకిస్థాన్, టర్కీ సహా పలు దేశాల ప్రతినిధులతో భేటీ అయ్యారు. అయితే.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాత్రం చర్చల్లో తక్షణ పురోగతి కనిపిస్తోందని చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా లేవని ఆయన వ్యాఖ్యానించారు.

మధ్యప్రదేశ్‌లో దీపావళి విషాదం..

2 ప్రమాదాల్లో 12 మంది మృతి..

రెండు కుటుంబాలు బుగ్గి

భోపాల్: మధ్యప్రదేశ్‌లో దీపావళి రాత్రి పెను విషాదం చోటుచేసుకున్నది. రెండు వేర్వేరు అగ్నిప్రమాద ఘటనలు జరిగాయి. ఆ ప్రమాదాల్లో 12 మంది మృతిచెందారు. రెండు కుటుంబాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. కట్నీ, సియోని జిల్లాల్లో ఆదివారం రాత్రి ఈ ప్రమాదాలు జరిగాయి. కట్ని జిల్లాలోని బర్హి పట్టణంలో ఓ అగర్వాల్ కుటుంబానికి చెందిన ఆరుగురు అగ్నిప్రమాదానికి బలయ్యారు. మూడు అంతస్తుల భవనంలో కింద క్రాకర్ షాపు ఉన్నది. అయితే పైఅంతస్తులో ఓ కుటుంబం నివసిస్తోంది. రాత్రి ప్రమాదం జరగడంతో మంటలు పైకి వ్యాపించాయి. నిద్రిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో ఆరుగురు కాలి బూడిదయ్యారు. మృతులను పూరన్ అగర్వాల్, చంద్రకళ, పూనమ్, ఆర్యా, అన్వీగా గుర్తించారు. ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. తెల్లవారుజామున మృతదేహాలను వెలికితీశారు. షార్ట్ సర్క్యూట్ లేదా దీపాల వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఇక సియోనీ జిల్లాలోని చాపారా పట్టణంలో మరో ప్రమాదం జరిగింది. ఓ నగల వ్యాపారి ఇంట్లో ప్రమాదం జరగడంతో ఆరుగురు మృతిచెందారు. మృతులను కుందన్ లాల్ సోనీ, రాజ్‌కుమారి సోనీ, రీతూ సోనీ, స్మృతి సోనీ, సూర్య సోనీ, ఆదిత్య సోనీగా గుర్తించారు. మరో నలుగురు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అగ్నిప్రమాద సమయంలో ఇంట్లో పది మంది ఉన్నారు. గాఢ నిద్రలో ఉనప్పుడు ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. రెండు ఘటనలు మధ్యప్రదేశ్‌లో తీవ్ర విషాదాన్ని నింపాయి.

మైలార్‌దేవ్‌పల్లిలో వరుసఅగ్నిప్రమాదాలు.

రంగారెడ్డి దీపావళి పండుగ వేళ రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో వరుస అగ్నిప్రమాదాలు కలకలం రేపాయి. కాటేదాన్ పారిశ్రామికవాడలోని హెచ్‌కే ప్లాస్టిక్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం జరగగా, మరోవైపు దాసరి బస్తీ సమీపంలోని డెకరేషన్ గోదాంలోనూమంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

వివరాల్లోకి వెళితే.

ఒకేరోజు రెండు అగ్నిప్రమాదాలు జరగడంతో పండుగ వేళ ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇళ్ల మధ్యలో ఉన్న డెకరేషన్ గోదాంలో మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల నివాసితులు ప్రాణభయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాలకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రాంతంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం, నివాస ప్రాంతాల మధ్య ఇలాంటి గోదాంల నిర్వహణపై సరైన పర్యవేక్షణ లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అక్రమ వ్యాపారాలపై అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

దీపావళి వేళ పేకాట స్థావరాలపై బోధన్ టౌన్ పోలీసుల దాడులు

ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు.. 32 మంది అరెస్ట్.. రూ.1,09,570 నగదు స్వాధీనం



బోధన్, నవంబర్ 9:దీపావళి పండుగ నేపథ్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణపై బోధన్ టౌన్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఏడు వేర్వేరు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 32 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,09,570 నగదును స్వాధీనం చేసుకున్నారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది.బోధన్ టౌన్ ఎస్‌హెచ్ఓ వెంకటనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించారు. పండుగల సమయంలో జూదం, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

ఎల్‌నినోపై ఆటపాటలతో అవగాహన.



నీటి పొదుపు.. విద్యుత్ ఆదాపై ప్రజలకు చైతన్యం.

పందిరి తీగల పంటల సాగు, ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన.

ఎడపల్లి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో ఎదురయ్యే వాతావరణ మార్పులు, నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కళాకారులు సూచించారు. ఇందులో భాగంగా ఎడపల్లి మండలం మంగల్‌పాడ్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలు, జానపద కళారూపాల ద్వారా ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్‌ను వృథా చేయకుండా ఆదా చేయాలని సూచించారు. తక్కువ నీటితో సాగు సాధ్యమయ్యే పందిరి తీగల పంటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని వివరించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా కళాకారులు పాటలు, ప్రదర్శనలతో సందేశాన్ని అందించడంతో కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎల్. సాయిలు, ఎల్. పోశెట్టి, జి. రాజు, టి. సాయిలు, చి. రాజేందర్, టి. నర్సయ్య, టి. ప్రశాంత్, ఎండీ రషీద్, చి. మీన, జి. మనోజ్, ఎం. సమత, కె. రవి నాయక్, టి. సతీష్, సవిత హైబత్, ఆర్గుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలులి



కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిలి

నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో బాన్సువాడ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి దీపావళి పండుగను జరుపుకున్నారు.రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు పొందిన లబ్ధిదారుల నివాసాలకు ఆయన వెళ్లి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో దీపాల వెలుగులతో పాటు ప్రతి కుటుంబంలో సంతోషం, సంతృప్తి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకోవడం తనకు ప్రత్యేక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నామ్ గంగమణి, తేలగాడం వరలక్ష్మి, వడ్ల మమత, పాట్ల సుమిత్ర, బొమ్మడి సుధ కుటుంబాలతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

పరిగి : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసారు. కోస్గిలో మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియలకు వెళ్తుండగా పరిగి వద్ద నరేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందుకు అదుపులోకి తీసుకుంటున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారుర.

కూకట్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం..

గోదాములో ఎగిసిపడ్డ మంటలు

హైదరాబాద్ : కూకట్ పల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పేపర్ టీ కప్పులు, ప్లేట్ల తయారీ కంపెనీలో సోమవారంతెల్లవారుజామున మంటలు చెలరేగాయి. తరువాత పక్కనే ఉన్న నెయ్యి, కుర్‌కురే, హల్దీరామ్ స్నాక్ గోదాములకు వ్యాపించాయి. మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. నాలుగు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేసారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు.

ప్రజావాణికి రాని అధికారులపై చర్యలు తప్పవు: ఎంపీడీవో అనంతరావు





ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు

సకాలంలో హాజరై సమస్యలు పరిష్కరించాలని హెచ్చరిక

ఇందల్వాయి, నవంబర్ 09,(ప్రజా ప్రజా జ్యోతి): మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు గైర్హాజరు కావడం పట్ల ఎంపీడీవో అనంతరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరికాదని ఆయన పత్రికా ముఖంగా హెచ్చరించారు.

అధికారులు రాక ప్రజల తీవ్ర ఇబ్బందులు:

ప్రతి సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ, తాగునీరు వంటి పనుల నిమిత్తం ప్రజలు ఎంతో ఆశతో ఎంపీపీ కార్యాలయానికి వస్తుంటారు. అయితే, వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరు కాకపోవడంతో ప్రజల దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయని ఎంపీడీవో తెలిపారు. దూరం నుంచి వచ్చే పేద ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి వేచి చూసి, చివరికి నిరాశతో వెనుతిరగాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అనంతరావు స్పష్టం చేశారు. అధికారులు తమ పద్ధతిని మార్చుకొని, ప్రతి సోమవారం తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలని ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి, వేగంగా పరిష్కరించాలని సూచించారు.

పైఅధికారులకు నివేదిస్తాం:

ముందస్తు సమాచారం లేకుండా ప్రజావాణికి గైర్హాజరయ్యే అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు (కలెక్టర్/ఆర్డీఓ) నివేదిక పంపుతామని ఎంపీడీవో అనంతరావు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటిలో ఘనంగా దీపావళి సంబరాలు.




పాల్గొన్న మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు.

లచ్చావార్ సుహాసినినితిన్.

రెంజల్, నవంబర్ 09(ప్రజా జ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు సర్పంచుల ఫోరమ్ మండల ధ్యక్షులు లచ్చావార్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో గ్రామంలోఈరోజు మా ఇందిరమ్మఇంటిలో దీపావళి కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవారి కలను నిజం చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వారణాసి కమలాకర్,మాజీ సర్పంచ్ నీలా సొసైటీ చైర్మన్ జావిద్దోద్దిన్,స్పెషల్ ఆఫీసర్స్, ఏ ఇ సాయి కుమార్, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి,వార్డు మెంబెర్స్ దెబ్బడ రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇందల్వాయి, నవంబర్ 09,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మన్‌పల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల కిషన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో పర్ధిల్లాలని, మరిన్ని ఏళ్లు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం వేడుకల్లో భాగంగా అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకుడు దామ సుమన్, రూరల్ యువజన అధ్యక్షుడు మోతె నవీన్, మాజీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఇందల్వాయి తండా సర్పంచ్ సుదర్శన్ నాయక్,మోతిలాల్, కొరట్ పల్లి అనంద్, ఎల్ఐసి గంగాధర్, పరమేష్ ,వసంత్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్


నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అమృత్ పథకం పనులు వేగవంతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, డిఆర్ఓ, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, తాగునీటి సరఫరా, అమృత్ పథకం కింద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుల పనుల పురోగతితో పాటు పట్టణం లోని పలు ప్రజా సమస్యలపై అధికారులతో ఆయన సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఎండల తీవ్రత పెరిగి, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా, నిరంతరాయంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమృత్ పథకం కింద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుల పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చే గొప్ప సంక్షేమ కార్యక్రమ మని, అర్హులైన లబ్ధిదారు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకం అమలయ్యే లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఇళ్ల నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందించాలని సూచించారు. నిజామాబాద్ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయా లు, సంక్షేమ పథకాలు అందించేందుకు కట్టుబడి ఉందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నుడా చైర్మన్ కేశ వేణు, పట్టణ కార్పొరేట ర్ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నందిపేటలో ప్రభుత్వ భూములను కాపాడాలని వీడీసీ వినతి



నందిపేట (ప్రజాజ్యోతి): నందిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి, హద్దులు నిర్ధారించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం ఎంపీడీఓ (ప్రజావాణి నోడల్ ఆఫీసర్)కు వినతిపత్రం అందజేశారు. కుమ్మరి గల్లీ (కుమ్మరి కుంట)లోని సర్వే నంబర్ 818లో 0.36 గుంటలు, వన్నా అడ్డ ప్రాంతంలోని సర్వే నంబర్ 686/4లో 2.05 గుంటల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ రెండు సర్వే నంబర్లలో భూములను ఆక్రమించిన వారిపై, కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ నాగుల వినోద్ కుమార్, సభ్యులు మనోహర్, కె. రాజు, కె. మహేష్, పొధుల చిన్నయ్య, ఎర్రం పవన్ తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణికి 59 ఫిర్యాదులు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 59 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గంగారం తండా పంచాయతీ వర్మర్లకు స్వీట్ బాక్సుల పంపిణీ



ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 9 ఇందల్వాయి: మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వచ్చే దీపావళి పండుగను గ్రామపంచాయతీ సిబ్బంది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఏడాది కాలంలో ఎలాంటి ఆపదలు ఎదురుకాకుండా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వచ్చే ఏడాది నాటికి నూతన గ్రామపంచాయతీ భవనంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. స్వీట్ బాక్సుల పంపిణీ చేసిన సర్పంచ్‌కు పంచాయతీ కార్యదర్శి, కారోబార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, కారోబార్ శీను, వర్మర్లు పెద్ద సాయిలు, చిన్న సాయిలు, సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ పాల్గొన్నారు.

నవీపేట్ మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో వినతి



నవీపేట్ మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరుతూ మండల యువకులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో యువకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ,నవీపేట్ మండల కేంద్రంలో సరైన క్రీడా మైదానం లేకపోవడంతో యువత క్రీడలకు దూరమవుతోందని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడలు ఆడేందుకు సరైన మైదానం లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

పేకాట ఆడుతూ పట్టుబడ్డ 649 మంది పేకాటరాయుళ్ళు

. . . రూ.13,07,380 నగదు స్వాధీనం



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో దీపావళి పండుగ పురస్కరించుకుని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ లలో 125 కేసులు నమోదు కాగా, 649 మంది పట్టుబడగా వారి నుంచి రూ.13,07,380 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. ఈ నెల 7 నుంచి 9వ తేది వరకు పేకాట ఆడుతున్న 649 మంది పేకాటరాయుళ్ళను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.13,07,380 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 125 కేసులు నమోదు చేయడంతో పాటుగా మొత్తం రూ.13,07,380=00 స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ డివిజన్ లో మొత్తం 29 కేసులలో 175 మంది పట్టుబడగా వారి నుంచి మొత్తం రూ. 5,25,370 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆర్మూర్ డివిజన్ లో 26 కేసులలో 131 మంది పట్టుబడగా వారి నుంచి రూ.2,20,760 స్వాధీనం చచేసుకున్నారు. బోధన్ డివిజన్ లో 70 కేసులు నమోదు కాగా 343 మందిని అరెస్టు చేసి రూ.5,61,250 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా పేకాట స్థావరాలపై నియం త్రించడానికి ప్రత్యేక నిఘా , ప్రత్యేక టీం , కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పోలీసు ప్రజావాణి 15 ఫిర్యాదులు

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : పోలీసు ప్రజావాణికి సోమవారం 15 ఫిర్యాదులు రాగా వాటిని పోలీసు కమిషనర్ సాయిచైతన్య స్వీకరించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ వెల్లడించారు. ప్రజాసమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

పేకాట ఆడుతున్న ఆరుగురు పట్టివేత



రూ.9,500 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 09 : పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కమ్మర్‌పల్లి పోలీసులు కొరడా ఝళిపించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో డబ్బులతో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు పట్టుకున్నారు.పేకాట స్థావరంపై నిర్వహించిన దాడిలో ఆరుగురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. వారి వద్ద ఉన్న రూ.9,500 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీహెచ్. సతీష్ మాట్లాడుతూ.. పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, తమ దృష్టికి వచ్చిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

పేకాటపై బోధన్ రూరల్ పోలీసుల ప్రత్యేక దాడులు.. 47 మంది అరెస్ట్

8 కేసులు నమోదు.. రూ.99,610 నగదు స్వాధీనం

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు సంగం, మంధర్నా, పెగడపల్లి, సాలూర, ఆమ్దాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఈ దాడుల్లో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట (టీన్ పట్టీ) ఆడుతున్న వారిపై మొత్తం 8 కేసులు నమోదు చేశారు.ఈ దాడుల్లో 47 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.99,610 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అక్రమ పేకాట, బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోధన్ రూరల్ పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఎం. రాజశేఖర్‌సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్.ళి6:22 జూఎ, 09/11/2026ri o91 77998 26469: బోధన్‌లో రేపు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం బోధన్ పట్టణంలోని పలు కాలనీల్లో మంగళవారం (10.11.2026) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ట్రీ కటింగ్‌తో పాటు అభివృద్ధి పనుల నిర్వహణలో భాగంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోధన్ టౌన్-1 ఏఈ నాయిని కృష్ణ తెలిపారు.

వెంకటేశ్వర కాలనీ, అనిల్ టాకీస్ రోడ్, తట్టి కోట్ రోడ్, సరస్వతి నగర్, నల్ల పోచమ్మ టెంపుల్ ప్రాంతంతో పాటు అనిల్ టాకీస్ రోడ్ నుంచి డాల్ఫిన్ హోటల్ వరకు ఉన్న కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

నాయిని కృష్ణ ఏఈ, బోధన్ టౌన్-1

ఇందల్వాయి పాఠశాలకు ?60 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరు: ప్రధాని మోడీ, ఎంపీ అరవింద్‌లకు బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు





ఇందల్వాయి, నవంబర్ 09,(ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి గ్రామానికి అందుతున్నాయని బీజేవైఎం ఇందల్వాయి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఎస్) మరియు వి బి జి రామ్ జి నిధుల అనుసంధానం కింద ఇందల్వాయి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ?60 లక్షల భారీ నిధులను మంజూరు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.?పాఠశాలకు నిధులు మంజూరు చేయడమే కాకుండా, ఇందల్వాయి మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి రూపురేఖలు మార్చేందుకు అభివృద్ధి నిధులను కేటాయించినందుకు గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గారికి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ కులచారి గారికి శ్రీనివాస్ గౌడ్ మండల బీజేవైఎం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు సరైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మంజూరైన ?60 లక్షల నిధులతో ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు, తాగునీటి వసతి, క్రీడా ప్రాంగణం, మరుగుదొడ్లు మరియు అవసరమైన ఆధునిక వసతుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు.?నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ ధర్మపురి అరవింద్ నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రతి గ్రామానికి నిధులు వచ్చేలా చూస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని కొనియాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా స్థానిక నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన తూంపల్లి విద్యార్థులు



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థులు. సంధ్య, పవళి, జయశ్రీ, భావన, శ్రావణి మరియు స్టాండ్ బైలుగా వాహినిగంగా ప్రవస్థి ఎంపికయ్యారు. సోమవారం నాడు 9వ తారీకు కామరెడ్డి జిల్లా గరుగుల్లో జరిగిన ఉమ్మడి జిల్లాల హాకీ సెలక్షన్స్ లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్టు పిడి సడక్ నగేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఈ నెల 13 14 15 తేదీలలో కామారెడ్డి జిల్లా బీబీపేట్ లో జరగనున్నాయి. రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపికైన తూంపల్లి విద్యార్థులను మండల ఎంఈఓ పి రాములు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ మనోహర్ ఉపాధ్యాయ బృందం మరియు సర్పంచ్ రాజేందర్ ఉపసర్పంచ్ శ్రీకాంత్ అభినందించారు.

వి బి జి రామ్ జి పథకం పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇంచార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజా జ్యోతి) ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు పనులు కల్పించాలి నవంబర్ 10లోగా నిర్దేశిత పనుల అంచనాలు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పథకం అమలులో భాగంగా జిల్లాలో కూలీలకు పెద్దఎత్తున ఉపాధి పనులు కల్పించడంతో పాటు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాల రూపకల్పనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలను సమీకరించి ఉపాధి పనులు కల్పించేలా ఎంపీడీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు నిరంతరంగా పనులు అందుబాటులో ఉండేలా గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో మేట్లు, క్షేత్ర సహాయకుల వివరాలను తప్పనిసరిగా గ్రామ పంచాయతీ స్థాయి సిబ్బంది జాబితాలో నమోదు చేయాలని, సంబంధిత మొబైల్ నంబర్ల నమోదును కార్యక్రమ అధికారి ప్రవేశంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మొబైల్ నంబర్లు నమోదై, సిబ్బంది వివరాలు నమోదు కాని సందర్భాల్లో ముందుగా పాత నమోదును తొలగించి, సిబ్బంది వివరాలను నమోదు చేసిన అనంతరం తిరిగి మొబైల్ నంబర్ల నమోదును పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించిన 1,800 చిన్న నీటిపారుదల చెరువులు, కాలువల పనుల జాబితా అందుబాటులో ఉందని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అంచనాలు రూపొందించాలని తెలిపారు. అవసరమైన పరిపాలనా అనుమతులు పొందిన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అన్ని ఇందిరమ్మ ఇళ్లు, మ్యాజిక్ సోక్ పిట్స్, మహిళా సంఘాల గ్రామ సమాఖ్య భవనాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన అంచనాలను నవంబర్ 10వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. పథకం లక్ష్యాల సాధనలో భాగంగా



కూలీల సమీకరణ, సిబ్బంది వివరాల నమోదు, అభివృద్ధి పనుల అంచనాల రూపకల్పన, పనుల ప్రారంభంపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఉగ్రవాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు



లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకలు

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

కామారెడ్డి రూరల్, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేసుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ మరింత ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లను ప్రజాప్రతినిధులు సందర్శించి, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను వివరించారు. కొత్త ఇంటిలో తొలి పండుగను జరుపుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ సందడి నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను ప్రభుత్వం సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారుడు నూతన గృహంలో సంతోషంగా దీపావళి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవం, భద్రతకు ఇందిరమ్మ ఇళ్లు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు , ఇందిరమ్మ కమిట సబ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కేవలం నాలుగు గోడల నిర్మాణం కాదు.ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసాను అందించే సొంతింటి చిరునామా.

వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ.10 లక్షలు డిమాండ్

నలుగురు నిందితులను హస్తం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (ప్రజా జ్యోతి)హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తామని నమ్మించి వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ.10 లక్షలు డిమాండ్ -- నలుగురు నిందితులను పట్టుకున్న దోమకొండ పోలీసులు. జైలులో పరిచయంతో నేరాలకు పథకం -- నెల రోజుల పాటు నకిలీ పేరుతో ఫోన్‌లో మాటలు -- బాధితుడిని నమ్మించి కారులో కిడ్నాప్ చేసి దాడి, దోపిడి.మద్యం సేవించి నిద్రలోకి జారుకొన్న నిందితులు,వారి చెర నుంచి తప్పించుకున్న బాధితుడు -- మరోసారి కిడ్నాప్‌కుప్రయత్నిస్తుండగా పోలీసుల పట్టివేత. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ కెమెరాల పరిశీలనతోనిం దితులను గుర్తించి పట్టుకున్న రెండు ప్రత్యేక పోలీసు బృందాలు.నిందితుల వద్ద నుంచి కిడ్నాప్‌కు ఉపయోగించిన ఎర్టిగా కారు, బాధితుడి సెల్‌ఫోన్‌తో పాటు మొత్తం నాలుగు మొబైల్ ఫోన్లు, ఉన్ని టోపీ స్వాధీనం. వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర , కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం మహేష్ (32) వరి కోత హార్వెస్టర్ మిషన్లను లీజుకు తీసుకొని నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో కరుణాకర్ రెడ్డి అనే పేరుతో ఒక వ్యక్తి పరిచయం చేసుకొని అతని హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తానని నమ్మించినాడని తేదీ 22-10-2026న రాత్రి మాట్లాడుదాం అని పిలిచి కారులో కిడ్నాప్ చేశారని, మార్గమధ్యలో మరో ఇద్దరితో కలిసి బాధితుడి ముఖానికి ఉన్ని టోపీ ని మాస్క్ ల వేసి, దాడి చేసి, చంపేస్తామని బెదిరించి అతని వద్ద ఉన్న పోకో ఏం6 5జి సెల్‌ఫోన్, పర్సులోని రూ.2,500/- నగదును బలవంతంగా లాక్కున్నారు. అని నిందితుల చెర నుంచి తప్పించుకున్న బాధితుడు ఇందల్వాయి బస్‌స్టాండ్‌కు చేరుకొని తన గ్రామస్థులకు సమాచారం అందించాడు. అక్కడి నుండి దోమకొండకు వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు దోమకొండ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో భిక్కనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, దోమకొండ ఎస్ఐ ప్రభాకర్ మరియు సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో బాధితుడు ఇచ్చిన సమాచారం, సీసీటీవీ కెమెరాల పరిశీలన, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు చర్యలని వేగవంతం చేశారు.





కేసు వివరాల్లోకి వెళితే

నిందితులు నిట్టూ నరసింగ రావు కు ఎరుగు నగేష్, చిందం శ్రీకాంత్ గతంలో జైలులో ఉన్న సమయంలో ఒకరికొకరు పరిచయమై,జైలు నుంచి విడుదలైన అనంతరం సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో డబ్బున్న వ్యక్తిని కిడ్నాప్ చేసి, దాడి చేసి, బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం రూపొందించుకున్నారు. ఈ క్రమంలో చిందం శ్రీకాంత్‌కు పరిచయమున్న కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం మహేష్ అనే వ్యక్తి దగ్గర డబ్బు, వ్యవసాయం మరియు పిరికి అని అతనిని లక్ష్యంగా ఎంచుకున్నారు. మహేష్ హార్వెస్టర్ మిషన్లను లీజుకు తీసుకొని నడుపుతాడని తెలుసుకొని అదే అదనుతో అతనికి హార్వెస్టర్ మిషన్లు అద్దెకు ఇస్తామని నమ్మించి అతడిని కిడ్నాప్ చేసి అదిక మొత్తములో డబ్బు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా నిట్టూ నర్సింగరావు కరుణాకర్ రెడ్డి అనే నకిలీ పేరుతో, దొరికిన సిమ్ కార్డ్ ఉపయోగించి సుమారు నెల రోజుల పాటు మహేష్‌తో మాట్లాడి హార్వెస్టర్ మిషన్లు అద్దెకు ఇస్తామని నమ్మించాడు. మరోవైపు నిందితులు ముందుగానే బాధితుడి ఇంటి పరిసరాలు, రాకపోకల మార్గాలను పరిశీలించి పతకం ప్రకారం తెల్లరంగు మారుతి ఎర్టిగా కారును అద్దెకు తీసుకున్నారు. ఈ పథకంలో ఎరుగు నగేష్, నిట్టూ నర్సింగరావు, తెడ్డూ సురేష్ ప్రత్యక్షంగా పాల్గొనగా, చిందం శ్రీకాంత్ గ్రామంలోనే ఉండి బాధితుడి కుటుంబ సభ్యుల కదలికలు, పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాలను గమనిస్తూ వారికి సమాచారం అందించే బాధ్యత తీసుకున్నాడు.తేదీ 22-10-2026న నిందితులు కారులో కోనాపూర్ గ్రామానికి చేరుకొని, హార్వెస్టర్ మిషన్లు చూపిస్తామని చెప్పి మహేష్‌ను వారి దగ్గరకు పిలిచి నమ్మించి కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు. కొంతదూరం వెళ్లిన తర్వాత అతడిని ఉన్ని టోపీని మాస్క్‌లా ఏమి కనపడకుండా తొడిగి కాళ్లతో తన్నుతూ, చేతులతో కొడుతూ రూ.10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని బెదిరించారు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న 5+ సెల్‌ఫోన్, పర్సు, అందులోని రూ.2,500 నగదును బలవంతంగా లాక్కొని వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ, బయపెడ్తూ, దాడి చేస్తూ డబ్బులు తెప్పించాలని ఒత్తిడి చేశారు.అయితే నిందితులు మద్యం సేవించి, ఇందల్వాయి ఒక దభ హోటల్ వద్ద కారు నిలిపి నిద్రలోకి జారుకున్న సమయంలో బాధితుడు వారి చెర నుంచి తప్పించుకొని బస్‌స్టాండ్‌కు చేరుకున్నాడు.ఈ ఘటన అనంతరం నిందితులు తమ నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఫోన్ చేసి తాము బీహార్‌కు చెందిన వారమని, బాధితుడు తమ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినందున అతడిని తీసుకెళ్లి బెదిరించి వదిలిపెట్టామని తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను, గ్రామస్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.అంతేకాకుండా, బాధితుడు మొదటిసారి కిడ్నాప్ సమయంలో తీవ్ర భయాందోళనకు గురై తనకు ఆడ పిల్లలు కలరు తనకు హాని చేయ వద్దు ఎంతైనా డబ్బులు ఇస్తానని చెప్పినందున, అతడిని మరోసారి కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేయాలని నిందితులు మరో సారి పథకం వేశారు. ఇందులో భాగంగా తేదీ 09-11-2026న తిరిగి అదే కారును అద్దెకు తీసుకొని కోనాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద ఉండగా పోలీసులు కారును అనుమానించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగ వారు చేసిన కిడ్నాప్, దోపిడి బయటపడింది. నిందితుల పూర్తి వివరాలు ఎ-1: నిట్టూ నర్సింగరావు, తండ్రి :నాగేందహోర్ రావ్, చిట్యాల గ్రామం, తాడ్వాయి (3 కేసులు, తాడ్వాయి పరిధిలో 1) భూ వివాదం, 2) హత్యాయత్నం, పేలుడు పదార్థాల కేసు, 3) కిడ్నాప్, ఆయుధాల చట్టం కేసు , ఎ-2: ఎరుగు నగేష్ నాయేష్, తండ్రి : మహేందర్, గన్నారం గ్రామం, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా. (ఇందల్వాయి పరిధిలో తన 9 నెలల గర్భవతి గల భార్యను హత్య చేసిన కేసు కలదు.) ఏ-3: తెడ్డూ సురేష్, తండ్రి : బాబయ్య, గన్నారం గ్రామం, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా.)మెదటి నేరం) ఏ-4: చిందం శ్రీకాంత్, తండ్రి : మల్లయ్య, కోనాపూర్ గ్రామం, బీబీపేట మండలం. ల)దోమకొండ గ్రూ పరిధిలో దొంగతనం కేసు కలదు.స్వాధీనం చేసుకున్న వస్తువులు 1. తెల్లరంగు ఎర్టిగా కార్ టీఎస్ 16 ఈ ఎఫ్ 8889,2. సెల్‌ఫోన్ -- బాధితుడి నుంచి అపహరించినది మరియు (4) నిందితుల సెల్‌ఫోన్స్ 3. బాధితుడి ముఖానికి మాస్క్ ల ఉపయోగించిన ఉన్ని టోపీ. 4. ఒక ద్విచక్ర వాహనం.ఈ కేసును ఛేదించడంలో చురుకుగా పనిచేసిన భిక్కనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, దోమకొండ ఎస్ఐ ప్రభాకర్ మరియు కానిస్టేబుల్ సాయిబాబా , బాలకృష్ణ, భైరవప్రసాద్, హోం గార్డ్ శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

శబ్దిపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

లబ్ధిదారుల ఇళ్లలో పండుగ వేడుకలు

పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్లు భరోసా

కామారెడ్డి రూరల్, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహాల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేకులపల్లి పద్మ, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదు.. పేద కుటుంబాల ఆత్మగౌరవం, భద్రత, భరోసాకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లింగం, పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు ఎంపిక

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండలోని పి.ఎం.శ్రీ ఆదర్శ పాఠశాలలో గత నెల అక్టోబర్ 31న నిర్వహించిన జోనల్ స్థాయి ఖో-ఖో ఎంపిక పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి సత్యశోధక్ పాఠశాల చెందిన 8మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలుపుటకు సంతోషిస్తున్నాము జోనల్ స్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో సత్యశోధక్ విద్యార్థులు తమ ప్రతిభానైపుణ్యంతో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్ 17 బాలికల విభాగంలో బి. రష్మిత, బి. పల్లవి, బాలుర విభాగంలో కె. ప్రజ్వల్, పి. వర్షిత్ మరియు అండర్14 బాలికల విభాగంలో ఆర్. అనన్య, ఎన్. అవంతిక, బాలుర విభాగంలో బి. సిద్ధార్థ, డి. శ్రీకాంత్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులను సోమవారం అభినందించి జిల్లా స్థాయిలో పోటీలలో క్రీడా స్ఫూర్తితో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఆకాంక్షించారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



గర్గుల్ లో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం -- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి నుంచి భీమ్‌గల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం త్వరలోనే ప్రారంభం

కామారెడ్డి రూరల్, నవంబర్ 09(ప్రజాజ్యోతి) పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి సంబరాలు గర్గుల్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గడ్డం గౌతమీ, కాసార్ల లయ, బొంబోతుల భారత్ గౌడ్ కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో ఆ కుటుంబాల సొంతింటి కల నెరవేరింది. ఈ నేపథ్యంలో వారి ఆనందంలో భాగస్వాములయ్యేందుకు షబ్బీర్ అలీ నూతన గృహాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ డి సి సి సెక్రెటరీ రవితేజ గౌడ్ ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలకు స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి టపాసులు కాల్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. నూతన గృహాల్లో దీపావళి వేడుకలు నిర్వహించుకోవడం లబ్ధిదారుల కుటుంబాల్లో ప్రత్యేక ఆనందాన్ని నింపింది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

గర్గుల్ గ్రామంలో ఇంకా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారు ఉంటే వారికి కూడా రానున్న రోజుల్లో విడతలవారీగా ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. అర్హులైన పేద కుటుంబాలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి గౌరవం, భద్రత, భరోసా కల్పిస్తుందని అన్నారు.

కామారెడ్డి నుంచి భీమ్‌గల్ వరకు డబుల్ రోడ్డు

ప్రాంత అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని పేర్కొన్న షబ్బీర్ అలీ, కామారెడ్డి నుంచి భీమ్‌గల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రహదారి పనులను అతి త్వరలోనే ప్రారంభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, వ్యాపార కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఈ కార్యక్రమంలో కామారెడ్డి తహసీల్దార్ హేమ బిందు, ఎంపీడీవో హెప్సిబా రాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ, హౌసింగ్ ఏఈ రాము, జీపీఓ, గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ, డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు కుమార్ గౌడ్, శంకర్ గౌడ్, కానుకంటి చిన్న సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవితేజ గౌడ్ బొంబోతుల రేఖ , భీమ్ రెడ్డి, లింబాద్రి, గంగాధర్, పార్టీ అధ్యక్షుడు ఆర్ నర్సింలు అశోక్, దుబ్బాక స్వామి, దుబ్బాక సంతోష్ రెడ్డి, సంఘాల నాయకులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఇండస్ట్రీలోకి రాకముందే ముక్కుకు సర్జరీ చేయించుకున్నా.. ఆసక్తికర విషయాలు బయటపెట్టిన జాన్వీ కపూర్!



బాలీవుడ్ అందాల తార, దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను బయటపెట్టారు. సినిమాల్లోకి రావడానికి ముందు తన తల్లి శ్రీదేవి పెట్టిన కండిషన్లు, ఆమె ఇచ్చిన సలహాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అంతేకాదు.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడానికి ముందే తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. తొలుత తాను సినిమాల్లోకి వస్తానంటే తల్లి శ్రీదేవి పెద్దగా ఆసక్తి చూపించలేదని, అయితే ఆ తర్వాత తన నిర్ణయానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. జాన్వీ కపూర్ తన తల్లి శ్రీదేవితో ఉన్న అనుబంధం గురించి ఎప్పటికప్పుడు పలు సందర్భాల్లో మాట్లాడుతూనే ఉంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా తన కెరీర్‌కు సంబంధించి తల్లి ఇచ్చిన సలహాలను గుర్తు చేసుకున్నారు. తాను సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు ఆ విషయాన్ని మొదట శ్రీదేవికి చెప్పానని, అయితే ఆమె వెంటనే అంగీకరించలేదని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం అంటే సాధారణ విషయం కాదని, ఈ రంగంలోకి వస్తే జీవితాంతం నటనకే అంకితం కావాల్సి ఉంటుందని తన తల్లి చెప్పినట్లు వెల్లడించారు. ఈ వృత్తిలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని, పూర్తి నిబద్ధతతో పనిచేయాల్సి ఉంటుందని శ్రీదేవి తనకు వివరించినట్లు చెప్పారు. మొదట్లో తనపై తల్లికి అంతగా నమ్మకం ఉండేది కాదని కూడా జాన్వీ పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలో జాన్వీ చెప్పిన మరో విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సినిమాల్లోకి రావడానికి ముందు తన ముక్కుకు సర్జరీ చేయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. తన తల్లి సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఆ తర్వాతే తనలో నటిగా కొనసాగగల లక్షణాలు ఉన్నాయని శ్రీదేవి భావించినట్లు చెప్పుకొచ్చారు. అయితే జాన్వీ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె అందం, సినీ రంగ ప్రవేశానికి ముందు చేసిన మార్పుల గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ఇప్పటికే పలుమార్లు తన వ్యక్తిగత రూపం, అందం గురించి జాన్వీ బహిరంగంగా మాట్లాడారు. అందం విషయంలో ఇతరులతో పోల్చుకోవడం సరికాదని, సోషల్ మీడియాలో కనిపించే అందమైన చిత్రాలను చూసి యువతులు తమను తాము తక్కువగా భావించుకోవద్దని సూచించారు.తన వ్యక్తిత్వం, అందం, కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాల్లో తల్లి ప్రభావం ఉందని జాన్వీ గతంలోనూ వెల్లడించారు.

బ్లాక్ అవుట్‌ఫిట్‌లో బ్యూటీ క్వీన్ త్రిప్తి దిమ్రి అందాల విందు





ఓటీటీలోకి వస్తున్న ‘గరివిడి లక్ష్మి’.. ఆనంది నటించిన బయోపిక్ ఎక్కడ చూడొచ్చంటే?

1980, 90వ దశకాల్లో తన జానపద పాటలు, బుర్రకథలు, కథాగానంతో ఉత్తరాంధ్ర ప్రజలను అలరించిన ప్రముఖ జానపద కళాకారిణి గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం ‘గరివిడి లక్ష్మి’. టాలీవుడ్ నటి ఆనంది టైటిల్ రోల్‌లో నటించిన ఈ సినిమా అక్టోబర్ 17న థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. తాజా సమాచారం ప్రకారం ‘గరివిడి లక్ష్మి’ సినిమా నవంబర్ 13, శుక్రవారం నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఓటీటీ విడుదల తేదీ, స్ట్రీమింగ్‌కు సంబంధించిన వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన వెలువడితే సినిమా డిజిటల్ రిలీజ్‌పై మరింత స్పష్టత రానుంది. ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లా గరివిడి గ్రామానికి చెందిన జానపద కళాకారిణి లక్ష్మి జీవితంలోని సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. చిన్న వయసులోనే వివాహం చేసుకున్న లక్ష్మి, భర్తకు అప్పటికే మరో పెళ్లి జరిగిందని తెలుసుకుని జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో ఆమె తల్లి దేవుడమ్మ తన కూతురికి అండగా నిలుస్తుంది. ఆ తర్వాత లక్ష్మికి బుర్రకథలు, జానపద పాటలపై ఆసక్తి పెరుగుతుంది. సత్తిబాబు పరిచయంతో అతడితో కలిసి ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. తన గాత్రంతో, కథాగానంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ క్రమంగా మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. అయితే ఆమె జీవితంలో పేరు ప్రఖ్యాతులతో పాటు అనేక చేదు అనుభవాలు కూడా ఎదురవుతాయి. లక్ష్మి జీవితంలో సత్తిబాబు పాత్ర ఎలాంటి మలుపులు తీసుకొచ్చింది? ప్రేమ పేరుతో అతడు ఆమెను ఎలా మోసం చేశాడు? ఆమె పాడిన పాటలు, సంపాదించుకున్న గుర్తింపును ఇతరులు ఎలా సొంతం చేసుకున్నారు? కళాకారిణిగా ఎదిగిన లక్ష్మి వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు ఏమిటి? అనే అంశాలను ఈ సినిమాలో చూపించారు.అంతేకాదు, లక్ష్మికి తిరిగి గుర్తింపు తీసుకురావడానికి రాంబాబు చేసిన ప్రయత్నాలు, ఆమె జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు కథలో కీలకంగా నిలుస్తాయి. ఒక జానపద కళాకారిణి ప్రయాణం, ఆమె పోరాటం, కళకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలను ఈ చిత్రం తెరపై ఆవిష్కరించింది. ఈ సినిమాలో ఆనంది గరివిడి లక్ష్మిగా ప్రధాన పాత్ర పోషించగా, సీనియర్ నటి రాశి ఆమె తల్లి దేవుడమ్మ పాత్రలో కనిపించారు. వీకే నరేశ్, రాగ్ మయూర్, శరణ్య ప్రదీప్, అంకిత్ కొయ్య, మీసాల లక్ష్మణ్, కంచరపాలెం కిషోర్, కుశాలిని తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

సూపర్ న్యాచురల్ హారర్ థ్రిల్లర్ ‘డెమోంటే కాలనీ 3’ ఆన్ ది వే



। తెలుగులో రిలీజై మంచి టాక్ తెచ్చుకున్న తమిళ ఫ్రాంచైజీల్లో ఒకటి ‘డెమోంటే కాలనీ ’ ఆర్ అజయ్ జ్ఞానముత్తు రచన, దర్శకత్వంలో ఇప్పటికే డెమోంటే కాలనీ 2 కూడా వచ్చిందని తెలిసిందే. ఇప్పుడిక థర్డ్ పార్ట్ టైం వచ్చేసింది. సూపర్ న్యాచురల్ హారర్ థ్రిల్లర్‌గా రాబోతున్న డెమోంటే కాలనీ 3 విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. ఈ మూవీలో ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అరుల్ నిధి లీడ్ రోల్ పోషిస్తున్నాడు. ఈ మూవీ పలు వాయిదాల తర్వాత ఫైనల్‌గా 2027 పొంగళ్ కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. థర్డ్ పార్ట్‌లో అర్చనా రవిచంద్రన్ మీనాక్షి గోవింద రాజన్‌తోపాటు ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషించారు. శ్యామ్ సీఎస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మూవీ ప్రమోషన్స్ త్వరలోనే షురూ కానున్నాయి. 2015లో చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద గ్రాండ్ సక్సెస్ అందుకుంది డెమోంటే కాలనీ. మళ్లీ 8 ఏండ్ల తర్వాత వచ్చిన సీక్వెల్ పార్ట్‌లో అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవిందరాజన్, అర్చన రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967